



జ్ఞాన యోగం


విచారణ

వైరాగ్య ప్రకరణం








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరంగనాయక సహాయం.

సద్బోధన

తెలుగున వచనంగానుండు

వైరాగ్యప్రకరణము.

ఇది

కృష్ణాజిల్లా గన్నవరంపోస్టు ఆవటపల్లి గ్రామనివాసులగు

పెనుమూడి వెంకటప్పయ్యచే

రచియింపబడి

బెజవాడ

వాణీ ముద్రాక్షరశాలయందు


ముద్రింపంబడియె.

1906.

శ్రీరంగనాయక సహాయం.

శ్రీగణేశ్వరాయనమః.

శ్రీశారదాంబాయనమః.



ఇష్టదైవముగానుండు శ్రీరంగనాథుని ప్రార్థించి శ్రీయఃప్పతికల గజేసినఊహాను సార్థకపర్చుకొను బాధ్యత ఆశ్రీరంగనాథునిదేయని నిశ్చయించి ఇట్టికార్యమునకు నేనుచాలనివాడనయినను అజ్ఞానాపగమునకు ఒకండు తనశక్తికొలదిచేయు ప్రయత్నమునకు సత్పురుషులు సంతసిల్లి సాహాయులగుదురని నిరనమ్మి యిప్పనికి పూనుకొంటిని. నాసామర్థ్యలేశమున కినియక తలంపు మంచిది అని యెంచి వేత్తలు క్షమింతురని వేడెదను. సద్గ్రంథవ్యాసంగముచే కాలముసార్థకపర్చుకొను సుహృదయులకు సవినయ విజ్ఞాపనము జగన్నాథం, కాశి, గయ, ప్రయాగ, అయోధ్య రామేశ్వర శ్రీరంగం శ్రీశైలం వగయిరా పుణ్యక్షేత్రములు తరుచుగా సేవించుకుంటూ అచ్చట పుణ్యపురుషులవల్ల తెలియబడిన ఆత్మబోధననుబట్టిన్ని శక్తికొలది చూచిన సద్గ్రంథములలోని సంగతు

లనుచూచిన్ని రంగనాథుడు కలగజేసిన ఊహానుపత్తి సద్బోధనగా ఏక పుస్తకం తొమ్మిది ప్రకరణములుగా వ్రాయుటకు యత్నించి ప్రస్తుతం వైరాగ్యప్రశంసగల మొదటి ప్రకరణమును తెనుగులో వచనంగా సులభముగా తెలియుటకు వ్రాయబడినది. శ్రీరంగేశాయనమః.

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకునిచే సృజింపబడిన ప్రపంచమందన్ని దేశములలో నివసించువారిలో పెక్కండ్రు దుఃఖరూపకమగు జన్మమునొందకుండా నిత్యసుఖము నొందగోరి పాపకృత్యమును విడనాడుచు పుణ్యకార్యముల జేయుచు జీవించియున్నంతవరకు తాపత్రయమునొందకుండ సౌఖ్యముగా కాలముగడుపుచు లోకమందు సత్పురుషులనిపించుకొనుటకయి ప్రయత్నించుచుందురని యెల్లరు నమ్మదగిన నిర్వివాదాంశమేగదా అట్టివారిలో మన వేదశాస్త్రములయందు ప్రామాణ్యబుద్ధిగల హిందువులు అంత్యంతికదుఃఖరహిత నిశ్శ్రేయసపరమపురుషార్థమగు మోక్షమునుగోరువారలగుటంజేసి యట్టిమోక్షమునొందుటకు ముఖ్యసాధనము నిత్యనైమిత్తికకామ్యాదికర్మములా? యేకాక్షరీ ద్వ్యక్షరిపంచాక్షరి షడక్షరి అష్టాక్షరి ద్వాదశాక్షరి షోడశాక్షరిమొదలగు మంత్రములా? తర్కవ్యాకరణాదిషడంగసహితవేదవేదాంతశాస్త్రవిచారమా? సకలప్రపంచసుఖమునుత్యజించుసన్యాసమా? యమనియమాద్యష్టాంగసహితహఠయోగమా? అహంబ్రహ్మాస్మీత్యాది మహావాక్యానుభవయుక్తస్వాత్మానుభవజ్ఞానమా? అని సందేహములు గలుగును గనుక దానిగురించి వివరింపబడును.

అందుకు మోక్షమునకు పరంపరసాధన క్రమమెట్లనగా.

శ్లో॥ నిర్మత్త్వంవిరాగాయవైరాగ్యాత్ యోగసంగతిః ।
యోగాచ్ఛజాయతేజ్ఞానంజ్ఞానాన్ముక్తిః ప్రజాయితే॥

జ్ఞానవాశిష్టేనిర్మోహమువలన వైరాగ్యము వైరాగ్యమువలన యోగము యోగమువలన జ్ఞానము జ్ఞానమువలన ముక్తియుగలుగును.

శ్లో॥ ఆలోక్యసర్వశాస్త్రాణివిచార్యచపునఃపునః।
ఇదిమేకంసునిష్పన్నంయోగశాస్త్రంపరంమతం॥

శివసంహిత అన్ని శాస్త్రములు మాటిమాటికి విచారించి చూడ గా యోగశాస్త్రమే శ్రేష్ఠమై మోక్షసాధనమగుచున్నది. నాకు యి తరవ్యాసంగము లేకుండా గంగాతీరమందు సజ్జనసేవతో కాలముగడుపు టకు యోచించితే అవకాశము కర్మవశంచోప్పున కుదరకుండావున్న వర్తమానకాలములో యీసద్బోధనరూపేణ నాఅభిప్రాయం లోకు లకు వెల్లడిపర్చి అందులకు వారికి కలగబొవ్వుసందేహములకు తెలిసిన వారలుగావుంటే నాకు తెల్పడం తెలియునవివారలకు నావల్ల తెలుసు కోవడము జరగగలదు అని ఊహించుకొంటిని.

యీపుస్తకముయొక్క ఉపయోగమును భగవద్భక్తిగలవారకే తెలుసును.

పేదరికముగలవానికి ఏపనియందును దీనిని మనము నిర్వహించ జాలమనిభీతిచేత కార్యనిర్వాహకులతోడ సమముగావర్తించుటలో సి గ్గుపుట్టుచున్నది. ఇట్లు సంకోచకరూపకమయిన సిగ్గుగలిగిన వెనుక బల ము కృంగిపోవును. బలమెప్పుడుకృంగునో అప్పుడు శక్తులగు ఇతరులు చేయునట్టి తిరస్కారములకు సహించవలసివచ్చును యిట్లులోకుల తిర స్కారములను సహించుటలో చింతగలుగును చింతాక్రాంతుడైన పిద ప చింతించి చింతించి చివరకే ప్రతికారముతోచక దుఃఖఅయిపోవును దుఃఖాక్రాంతునకు బుద్ధిచెడును ఆబుద్ధియెట్టిది ఇది మంచిది ఇదిచెడ్డది అను భేదము యెరుగునట్టునది అట్టి వివేకము లేక పోయిన పిమ్మట అ న్నివిధములలోను చెడి నశించుట కారంభించును. కాబట్టి అయ్యో పా డుదరిద్రమనునది సమస్తకష్టములకు ఆశ్రమంబైనదిగాన ధనముసంపా దనలో జాగరూకుడుకావలెను యింతసంపాదించవలెనని పాగములేదు ప్రయత్నలోపములేక వచ్చినంతట్లో సంతృప్తినిజెంది యుత్సాహమును భంగపర్చుకొనక వివేకమును చెడగొట్టుకొనక బుద్ధిశాలియై వర్తించు వాడు దుఃఖాక్రాంతుడు కాచాలడనియెరుగనగును. లోకంబున నత్సా హాసంబును వివేకంబును రెండును కన్నులనంభుడును ఈరెండును లేని

వారలు యెట్లుగా అభిప్రాయపడినను వారిలోపమేమియును లేదు చెట్టుక్రిందపరుండి అయాచితవ్రతముగలవారయినను సంపదలను లక్షింపకయుండువారలు భాగ్యవంతులు జిహ్వోపస్తులకు లోబడిన సంపదెక్కు కలుగును అదిలేకపోదే సంపద తృణీకృతంబనబడును. దేనిని చూడబోయినను యీశరీరభోగములు కష్టములే తోచుచున్నవి. పుత్రమిత్రకళత్రాదులు, సుఖమునొందుదమన్ననో సయోగాస్తు వియోగాంతకఃచేరికలన్ని యెడబాసిపోవుటయే కొనగాకలిగినవి. ఆసుఖములున్నైనా నంత్యమునొందకపోయె. పుణ్యాసంపాదనకు తగినదనిచూతమాదురితనమూహముతోనుగా ఘటించుచుండును స్వతంత్రముగలదని చూతమాదుష్టసేవజేసి బ్రతుకవలసియున్నది. పోని జీవనసౌఖ్యమొందుదమన్ననో బ్రతిమాలుచు బ్రతుకవలెను. ఇంతయునయ్యో ఒకరికి ఉపకారమగునాయనినదురుపయోగంబైపోవును ఇట్లుసదుపయోగముగాని దేహయాత్రవలదు కలిగినా సర్వోత్కృష్టపుణ్యసంపాదకంబగుగాకయని భావము. ఈదేహమంతయుమలపుంజము యచ్చటచూచినను కశ్మలము కమ్మివచ్చుచుండును కంటిలో గీజు చెవిలో గులిమి ముక్కులో చీమిడి నోటిలోచొల్లు తలలో పినుకుడుచుండు క్రింద మలమూత్రంబులు మేనంతయా మురికి యిట్లున్నందున రోతయగు దేహమునందు ఇంద్రియభోగములన్నియు చాలుననిపించెను ఇంద్రియంబులచే ననుభవించుచుచెడ్డవస్తువులకన్నను మనఃప్రీతిప్రాంతంబులయిన ఈషణత్రయాదులు త్వరగా ప్రాణులను చేర్చుచున్నవి. ఎట్లనిన విషాదులు దేహమున ప్రవేశించి హింసించును. ఈషణత్రయాదులట్లుకావు జ్ఞప్తి మాత్రముచేతనేవచ్చును దారాపుత్రాది ధనంబులకు యచ్చటనో యేమో కష్టము ప్రాప్తమయినదని వినిన మాత్రాన దూరదేశగతుడయియున్నను తదభిమానియగు ప్రాణికివ్యసనము సంభవించి యది ప్రబలితుడకు ప్రాణాపాయముగాను యేర్పడుట లోకవిదితముగదా గుణిగుణంబు గుణియేరుగును గుణహీనునకు యేమితెల్సునూ అనే న్యాయముంకలదు. వృత్తులు ఆహా

రములు భక్తిశ్రద్ధలు నియమములు సత్వరాజసతామసగుణములనుబట్టి తదంశలో జన్మించినవారలకుగాని లభింపవని శ్రీభగవద్గీతలలో స్పష్టపరచియున్నది. మనుష్యులుస్తోత్రప్రియులు నన్మాం నర్వానర్థకం చావునకు వెరచినట్లుగా యితరులు మెచ్చుకోవడంకు వెరువవలసినదని ఆచార్యస్వాములవారి అభిప్రాయంశాస్త్రమనంతం గురవోవివిధఃస్వానుభవోన హీపూర్ణస్తే అనేన్యాయంవొప్పున స్వంతఉత్సాహంకు సరిపోనుభక్తి జ్ఞానములు ధృవంగా నిలవగలవిగానుండును. దాహాము కలిగినవారలు సామీప్యంలో జలమును సంపాదించి సంతుష్టిపరులు కావలసినదిగాని అప్పుడు జలంకోసం నుయ్యిత్రవ్వుటకు ఆరంభించరుగదా ఈశ్వరేచ్ఛగా యేపురుషులకు యేయేపనులు నెరవేర్చుటకు అభిలాషయేర్పడి అలవడినదుచునో ఆయాపనులు ఆయాపురుషులవల్ల నెరవేర్చుకోవడం సులభముగాసుండును- యీప్రపంచములో అన్నిటికన్నను తేలికఅయినది అధముని అడగబోవడమెంతగుమర్యాదస్తులను అడిగితే ఒకవేళ లాభమేమియు లేకపోయినను గౌరవంచెడదు. సూర్యోదయాస్తమయంబులంబ్రతిదినంబు నాయువుక్షీణంబు నొందదేహకళత్రమిత్ర భాతృమమత్వపాశాబద్ధులై విడివడు నుపాయంబుగానక నంసారాంధకారమగ్నులై గతాగతకాలంబు నెరుంగకది వాంధంబులగు జంతుజాలంబులభంగి జన్మజరారోగవిపత్తి మరణంబులందియు శరీరంబేమేలనుచు ప్రమోదమోహమదిరాపానమత్తులై విషయానక్తతఁజిక్కి- తమ్ముదామెరుంగకయుండి విరక్తిమార్గంబు దెలియక వర్తించు మూఢులగు జనంబున పోతలంబోవక నారాయణభక్తి భావంబుగల సద్గురుం బ్రతిదినంబును భజయించి సాత్వికంబు భూతదయయును హరికథామృతపానంబును బ్రంహ్మచర్యవ్రతంబును విషయంబులం మనంబున జేరకుండుటయు సాధుసంగమంబును సజ్జనమైత్రియు వినయసంపత్తియు నుచిత్వంబును క్షమయు మౌనవ్రతంబును వేదశాస్త్రాధ్యయన తత్కర్మానుష్టానంబును నహింసయు సుఖదుఃఖాదిద్వంద్వసహిష్టతయునీశ్వరుని సర్వగతునిగా భావించుటయు ముముక్షుత్వంబును జనసంగవర్జనంబును వల్కలాది ధారణం

బును యదృచ్ఛాలాభసంతుష్టియు వేదశాస్త్రార్థ దిజ్ఞాసయును దేవాంత రనిందావర్జనంబునుగరళ్ త్రయశిక్షణంబును సత్యవాక్యతయుశమదమాది గుణావిశిష్టత్వంబును గృహారామక్షేత్ర కళత్రపుత్రమిత్రాదుల హరికర్పణంబు సేయుటయు నితరదర్శనవర్జనంబు చేయుట భాగవతోత్తమ ధర్మంబులు.

క॥ కరణత్రయముల చేతను। నరుడేకర్మంబు సేయునయ్యే వేళన్ ।
హరికర్పణమని పలుకుట। పరువడిసుజ్ఞానమంత్రుపరమమునీంద్రా॥

శ్రీలక్ష్మీదేవియొక్క మనస్సును అపహరించినవాడవును శుభ స్వరూపుడవును లోకసృష్టి కారణమయిన ప్రధమజ్ఞప్తికి కారణమయిన వాడవును, నైన ఓస్వామీ సమస్తలోకములు నశించి ప్రళయసముద్రమునందు కలయగా, ఆసముద్రమునందు ఆడుకొనునట్టి పశిబిడ్డవలె వటపత్రముమీద తేలి యాడుచు, నారాయణుడు అనెడి ప్రసిద్ధమయిన పేరును వహించి వెలుగునట్టి నీనాభికమలమునందు, సృష్టికర్తయైన బ్రహ్మ మొట్టమొదట పుట్టెనుగదా, పృధివి, అప్పు, తేజము, వాయువు, ఆకాశము, అనునట్టి పంచమహాభూతములును మూలప్రకృతియు మహాత్తత్వము, అహంకారము మొదలయినవి, చతుర్దశేంద్రియములును, వానివృత్తులయిన శబ్ద, స్పర్శ, రూప, రసగంధవచనదానగమనాదులును, పదునాల్గులోకములును, ఆలోకములకు కారణభూతుడయిన, బ్రహ్మాది మూర్తులును, సచ్చిదానందనిర్మలపరిపూర్ణమైన నీవిరాడ్దేహమునందే పుట్టను వృద్ధిపొందును లయించును నీవు జడభావము లేక పరమాత్మస్వరూపుడవయియుండుదువు. యిట్టినీస్వరూపమును లెస్సగా విచారించి తెలుసుకొనుటకు యెంతటిబ్రహ్మవేత్తలు సహితము శక్తులుగారు అట్లుండగా మాయయును, ఆమాయాసంబంధముచేత ప్రపంచసృష్టిరూపమైన వినోదమును చేయునట్టి బ్రహ్మయును నీచిద్విలాసమిట్టిదని నిర్ణయించుటకు కర్మలా కారు, నీకళాంశజులైన బ్రహ్మరుద్రేంద్రవసిష్ఠాదులు, చతుర్దశేంద్రియములను వానివృత్తులయిన శబ్దస్పర్శాదులును వానిఅధి

దేవతలయిన చంద్రబ్రహ్మజీవరుద్రాదులును అంటకసాక్షివై వెలుగుచుం దువని సృష్ట్యాదికార్యములయందు బ్రహ్మాదులను నియమించువాడవని, అందుకొందరు వేదమార్గమునననుసరించి నీవు ఇంద్రాదివేవతాప్రభువుల పేళ్ళువహించి, ప్రకాశించుచు విచారించినప్పుడు ఒక్కడవై కనుపడుచుందువు అనియు జ్ఞాననిష్ఠులైన కొందరు ఆగామిసంచితప్రారబ్ధకర్మములను విడిచి అంతరబాహ్యసంసారసంబంధములేక వైరాగ్యమును పూని అనుభవజన్యజ్ఞానదృష్టిచేత అపరోక్షముగ తెల్లుసుకోదగినవాడవని మరికొందరు పాంచరాత్రాగమమును అనుసరించి భగవత్స్వరూపమును వహించి ప్రకాశించు ప్రత్యగాత్మవని కొందఱువాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్నానిరుద్ధులనెడి చతుర్వ్యూహసంగతిచేత, నలుగురై ప్రకాశించునట్టివాడవనియు ఇదిగాక నీవు నారాయణుడు అనుపేరుగలవాడవనియు శివుడు అనుపేరుగలవాడవనియు ఇట్లు బహువిధములుగా నిన్నుతలంచుచుందురు- సర్వవ్యాపివగుటచేత అట్లుతలంచుటవలన లోపమేమిలోకమునందలియేళ్ళుయేతట్టుపారిననుకడపటసముద్రమునందే వచ్చికలయుచుండునట్లు యీవిశేషనామ రూపాదులన్నియు కడపటనీయందేలయించిపోవును ఒకచంద్రబింబము జలఘటములో ప్రతిఫలించి అనేకములుగాతోచియు విచారించునపుడు ఆబింబము ప్రతిబింబములకు భేదములేనియట్లు నీవును బహువిధముల కానబడియు ప్రళయకాలమునందు నశింపని రూపముతో ఒంటరివాడవయి యుందువు. ఓస్వామీ, నీకుఅగ్ని ముఖము,చంద్రుడును,సూర్యుడును, రెండుకన్నులుదిక్కులు చెవులు భూమిఅడుగులు, సముద్రములు కడుపు,కొండలువెముకలు, తీగలును వృక్షములును రోమములు, గాలి, ప్రాణము, చేతులుఇంద్రాదులు, మేఘములు, తలవెంట్రుకలు ఆకాశము బొడ్డు రాత్రియును, పగలును నిమేషములు బ్రహ్మగుహ్యము, రేతస్సువాన, స్వర్గమునడితల, ఇట్లుఇవియన్నియు నొక్కటిగా గూడగా, నేర్పడిననీవిరాడ్దేహమునందు చక్కగా ఫలించిన, అత్తిచెట్టునందు కానవచ్చెడు అత్తిపండ్లలోని, పురు

గులవలె, సకలజీవ, సంఘాతముతో, గూడిన, బ్రహ్మాండ,ములునిండికొని యుండుదువు, నీరూపమిట్టిదని చెప్పుటకు శక్యముగాదు, మరియునీవు, మత్స్యావతారమెత్తి సోమకాసురుని సంహరించి, బ్రహ్మకు వేదములు తెచ్చియిచ్చితివి, మధుకైటభులను చక్రధారివై చంపితివి కూర్మావతారమెత్తి మందరపర్వతమునకు, ఆనికగానిల్చితివి, వరహావతారమెత్తి హిరణ్యాక్షునిచంపి కోఱకొమ్ములతో,భూమిని నిలువబట్టితివి, నరశింహావతారమెత్తి భయంకరుడైన హిరణ్యకశిపునిజంపి దేవతుల భయమును పోగొట్టితివి వామనావతారమెత్తి బలినియాచించి, బ్రహ్మాండమంతయు నిండుకొనునట్లుదేహముదు పెంచి భూమియంతయుపుచ్చుకొంటివిపరసు రామావతారమెత్తి లోకములోని రాజులనందరిని పలుమారు వెదకికొట్టి చంపితివి శ్రీరామావతారమెత్తి సీతకై రావణునిసంహరించితివి శ్రీకృష్ణబలరామ ప్రద్యుమ్నానిరుద్ధరూపములనుధరించి క్రూరులైనరాక్షసులనుసంహరించితివి బౌద్ధావతారమెత్తి శత్రువులైన త్రిపురాసురుల భార్యలమనస్సులుకరగించి వారిపతిభక్తినితొలగించి మించితివి కల్క్యవతారమెత్తి గౌరవమునుసంపాదింపగలవు యిటువంటినిన్ను శ్లాఘింప నేనుయెంతమాత్రపువాడను కలవరమును పొందినమనస్సుగలవాడనునీయందలిప్రపత్తినిచేయుచుండువాడను యిట్టినాయందుఅనుగ్రహముగలవాడవై దుఃఖముపొందిచెడకుండ నన్నుకాపాడుము ఓశేషశయినా ఓ దయాభరణా సేవకకల్పవృక్షమా నీకుపలుమారు నమస్కరించెదను చిత్తగింపుముఅని తాత్పర్యము.

శ్రీమత్సదానందమంచిత్యమవ్యయం
శ్రీమత్సదానందమరూపమద్వయం
శ్రీమత్సదానందమఖండమచ్యుతం
శ్రీమత్సదానందమగుణమమామ్యహం।

శ్రు॥ తరతిశోకమాత్మవిత్। అని శృతివాక్యముగనుక నాత్మ

జ్ఞానచే దుఃఖమనుసాగమును తరింతురని ప్రమాణం॥

శ్రు॥ జ్ఞానమేవమోక్షః। అనియు జ్ఞానంవినామోక్షోసిద్ధ్యతి॥ అ
నియు శ్రుతిపలుకును ఇందుకు సాధనములు భక్తివైరాగ్యములు వైరా
గ్యమనగా యీషణత్రయవర్జితుండై దేహాభిమానము విడుచుటయె
యీషణత్రయమనగా ధనేషణ దారేషణ పుత్రేషణలనంబడు యిందు
పుత్రేషణ యెట్టిదనిన పుత్రులుపుట్టకముందు పుట్టరాయెనని దుఃఖము
పుట్టియంగరహితమైన దుఃఖము వ్యాధిగలిగినేని దుఃఖము ధూర్తుడాయె
నేని దుఃఖము విద్యరాకపోయిన దుఃఖము పెండ్లిగాకపోయిన దుఃఖ
ము తన్నుయెదిరించిన దుఃఖము మరణమాయెనేని దుఃఖమునకు పార
ములేదు యికధనేషణయెట్టిదనిన ధనములేనికాలమునందు లేకపోయె
నను దుఃఖము ధనార్జనకాలమునందును దుఃఖము వ్యయకాలమందుమి
క్కిలి దుఃఖము రాజ చోర దారాపుత్రాదులు నెక్కడనపహరింతు
రోయని సర్వదాదుఃఖము ఇకదారేషణయెట్టిదనిన కామాతురుడై ర
క్త మాంస మల మూత్ర దుర్గంధములచేనిండబడ్డ అవయవములుగల
స్త్రీభోగములంజిక్కుబడి చింతనేయనుభవించుచు సుఖమనితలంచి వీరి
ని పోషించుటకయి శునకశూకరాదులవలె సిగ్గువిడచి కృషివాణిజ్యసే
నకాది ప్రయాసలకు నొడంబడు మూఢులయవివేకము దారేషణయ
నంబడు యివియే యీషణత్రయంబులనంబడు ఇక దేహాభిమానమెట్లని
నయీదేహమెత్తినది మొదలంత్యమువరకు చింతనేయనుభవించును ఏలా
గనిన యీదేహము తల్లిగర్భవాసమందుండు కాలంబున మలమూత్ర
క్రిమికీటకాదులవలననుజటరాగ్నిచే తపించుచు తల్లి భోజనము సేయగా
గర్భములోసందులేక నిండియుండుటచేత శ్వాసము విడుచుటకు శక్తిలేక
ను జన్మకాలమందు ప్రసూతివాయువుచే పర్వతాగ్రమునుంచి తలక్రిందై
బహు క్రిమివలె భూమియందుబడి దుఃఖించుటచేతనున్నూ మలమూత్ర
ములలో పొరలాడుచు గర్భవేదగలిగినను చీమ దోమ వృశ్చికాదులచే
కాటుబడినను చెప్పుటకు నోరురాక దుఃఖించుటచేతను యౌవనం

బున కామాతురుడయి కామాగ్ని చేకాలుచు భార్య లేకపోయెననియు బిడ్డలు లేకపోయిరనియు ధనము లేకపోయెనను చింతచేతను జరామణ ములుగలిగి జడమై అనిత్యమై దుఃఖస్వరూపమై మలమూత్రమాంసశ ల్యరక్తక్రిమినరములపై చర్మముబో దిగిన జంత్రపుబొమ్మకైవడి కరచ రణాద్యవయవాకారమై యరిషడ్వర్గములకు నాలయమై ఆదిమధ్యాం తములయందు సర్వదాదుఃఖముగలదీ శరీమనియెఱుంగక పామరముచే యుచుండెడు మూఢులయవివేకమే దేహాభిమానము యిదేసంసారబంధ ము ఇందుకు దృష్టాంతము। నిరాలంభోపనిషత్తు దుఃఖమితీచః॥ అనిత్యసం సారవిషయబద్ధోదుఖః। అని చెప్పియున్నది గనుక వివేకులయినవారు వి చారించి యీదేహముని భోగములు హేయములనియు దుఃఖకరములని యు నెరిగి జన్మరహితమైన మోక్షమెవరివలన గలుగును ఏపుణ్యాత్ముల వలన తెలియవచ్చునని యార్తిబొందుటయె వైరాగ్యముగాన దేహాభి మానమెబంధము యిందుకు దృష్టాంతము నిరాలంభోపనిషత్తు కర్తృ త్వాద్యాహంకారసంకల్పోబంధఃఅనగా నేనుకర్తనుయిదినాయదియను హంకారమె బంధము నాభార్యా నాబిడ్డలు నాధనము అనుటయే జీవ త్వము యిట్టియభిమానమువిడిచినేని జీవన్ముక్తిని బొందును. ముఖ్యము గా దేహాభిమానము విడువవలయును లేనియెడల సంసారమను నరక మందు మునుగును నిరాలంభోపనిషత్తు అసత్యసంసార విషయ నకసంసర్గయే నరకః॥ అని చెప్పియున్నది గాన నీయీషణత్రయ ములను విచారించి వీటియందభిమానము విడువవలెను. అదియెటువలె నన్నను భార్యయొక తల్లిదండ్రులకుబుట్టియు తానొకతల్లిదండ్రులకు బు ట్టియు జన్మమందు నాయిద్దరు నొకనాడురాకపోవుట తెలిసియు నడుమ కర్మబంధముచే అడవియుసిరికాయుసముద్రపులవణమును కలసినట్లుకలసి నను అంత్యమందువొకరినివిడచి యొకరుబోవుచున్నారుగాని యొకరితో నొకరు వెళ్ళుటయును లేదు ఒకరిని నొకరు చావకుండునట్లుచేయుశక్తియు నులేదు గాన నాభార్యయనగూడదు యికపుత్రులన్న నాపుత్రులను నీ

వు సృష్టించలేదు నీభార్యసృష్టించలేదు యితరులును సృష్టించలేదు యి
దియునుగాక పుత్రుడు మృతుడాయెనేని నీవుతోడుబోవుటలేదు నీవుమృ
తిబొందితివేని నీపుత్రుడు నీతోడవచ్చుటలేదు మృతపుత్రునినిల్పుకొను
శక్తియునునీకులేదు గాన నాపుత్రులనుట భ్రాంతియె అదియెట్లనిన స్వ
ప్నమందు గొడ్రాలు బిడ్డలగన్నట్లు భగవత్సృష్టివలన నీకొకపుత్రుడుగా
తోచెను యీపుత్రుని యేలాగున నాపుత్రుడనవచ్చును. భగవత్సృష్టి
వలన గలిగిన పుత్రదారాదులను భగవత్పుత్రులనవలెనుగాని తనపుత్రు
లనరాదు ధనము నాయదియనిన నీవుజన్మించుతటితోడ తెచ్చినదిగాదు
అంత్యకాలమందుననీతోడగొనుపోవుటయును లేదు గనుక నాదె ననగూడ
దు యీపంచత్రయములు నాదిగావన్న నీదేహమైనను నాదికాదాయని
నరాదు యెటులనంటె ఒకరివద్ద నెరువుకుతీసుకొన్న యిల్లువంటిదని యె
రుంగునది యీదేహము యెరువుఅనుటకు దృష్టాంతము తానువశించుట
కు యిల్లును వాడుకొనుటకు పాత్రలును నొకరినడగి తీసుకుని యీ
యింటప్రవేసించి కొంతకాలమాయింట సుఖించియుండగా నాయిల్లుగ
లవాడు నాపాత్రలు నాయిల్లువిడిచి వెళ్ళుమన్నప్పుడత్యాశచే మరపుగ
లిగి యిదినాయిల్లు నాపాత్రలు నేనువిడిచివెళ్ళుటలేదన్న నిల్లుగలవాడు
స్వతంత్రుడవుటచేత తనయిల్లు తనపాత్రములను బలత్కారముగా తీసు
కుని పరులసొమ్మునకాసించి యబద్ధమాడినందుకు ప్రభువుచే శిక్షితుంజే
యించినవెనుక తానుండుటకిల్లుమరల నడగిన నిల్లుగలవాడు వీని నమ్మక
నిల్లుపాత్రములనివ్వసట్లీశ్వరుడు తననువేడుకొనగా కరుణించి యిచ్చిన
మనుష్యజన్మమును సర్వసంపదల నెవడు నాదినాశరీరము నాబిడ్డలునా
భార్యా నాధనము నాయిల్లని యాశచే వినువనోపడో యట్టి పామరుని
భగవంతుడు స్వతంత్రుడగుటచేత తనపదార్థములను తాగ్రహించి
పామరముచే నాశించినందుకు నరకమందు శిక్షించి పునర్జన్మమందు వా
నికి మేలైన మనుష్యజన్మమును సుఖించుటకు తగిన భోగభాగ్యములు
నివ్వక క్రిమికీటకాది శునక శూకరాది జన్మములిచ్చి శ్రమపొందించు

ననిన జాగ్రతావస్థలో జీవుడనుభవించినది చూచినది విన్నది తలంచి నది సంకల్పించుకొనువస్తువులా స్వప్నావస్థలోనవియే సత్యముగానను భవించినట్లుండును గనుక యీజన్మములో నాసించిన విషయవాసనలె మరణము పొందునపుడు తలంచుచున్నందున పునర్జన్మమున కంకురమైన దానికి తగిన శరీరము నెత్తియనుభవించును గాన నజ్ఞానముచే మృతి బొందినవారు పుట్టుటసత్యము ఎవుడు బ్రహ్మజ్ఞానము గలుగునపుడు జన్మ రహితమగును కావునని జగంబు యెండమావులవంటిదని యెరింగి దీని యందు నిరాశగలవాడయియుండవలయును శ్లో॥ పంచభూతాత్మకం। వి శ్వంమరీచిజలసన్నిభః॥ అని చెప్పియున్నది ఇందుకుదృష్టాంతము యెండ చేతప్తమై దాహముగొన్నవానికి యండమావులను చూపి యిదిగో జ లమీజలముచే స్నానముచేసి మడిగట్టుకొని వంటజేసిభుజించి తృప్తిగా దాహము పుచ్చుకొని సుఖపడుటకయి పరుగులిడుమని బోధించి. న వానిమాటలు నమ్మి యాశజెంది వీనికయి శ్రమబొంది యెంతద వ్వరిగియు నాజలము చిక్కనందుచే తృప్తిగానక తుదకు నిరాశుడయి లటుల సంసారతాపత్రయములచే దహింపబడి యీదారా పుత్రాది ధన సంపదలు సత్యములని బోధించేవారి మాటలునమ్మి యాశజెంది వీనికై దివారాత్రములు శ్రమబొంది యేవిధమున తృప్తిగానక నత్యంతమున మృత్యువుచేజిక్కి తుదకొకటియు లభింపక నొంటరియైయమభటుచేబా ధలునొందెను యీరీతి పామరముదెలియకుండుటకు కర్తవ్యంబేమనిన భగవంతుడుజేయునుపకారమ్ముల మరచుటచే నియజ్ఞాంబుగలిగెను ఆయు పకారంబు లెవ్వియన తననుతల్లిగర్భమందు నవమాసములు పోషించు వాడును వుత్పత్తితోడనే వీనిసంరక్షణాధకామై తల్లిస్థనములయందు న్న ముగల్పించువాడును జగద్విచిత్రములు జూచుటకు నేత్రములును వి నుటకు శ్రోత్రములును రుచులు గ్రహింపజిహ్వయు గంధాధులనాఘ్రా ణింపఘ్రాణమును నడవపాదములను ధర్మకర్మములుచేయుటకు హస్త ములు సర్వమునుగ్రహింపబుద్ధియు నిటుల సర్వేంద్రియముల నిచ్చినవా

డును దారాపుత్రధనధాన్యగోభూ హిరణ్యాదులను పానసస్యాదులకయి వర్షమును సర్వసంపదలనిచ్చి యానందపఱచునీశ్వరుని మరచి సర్వకాలములరాజులను దారాపుత్రాదుల సేవలు చేసుకొనుచు నోటికుండలో పోసిననీరు క్షీణించునట్లుదినదినమునుదయాస్తమయములయందు నాయువు క్షీణమగుచుండ నెరుంగక మధుమక్షికములుబహుప్రయాసపడికూర్చిన మధువుని తెరులనుభవించునటుల తానును నతిప్రయత్నముచే గూర్చిన ధనధాన్యములు రాజచోరపుత్రభ్రాతులపాలయి జిహ్వాచాపల్యముచే గాలముమ్రింగిన మత్స్యమువలె జిక్కుబడి గుహ్యాచాపల్యముచే వలం జిక్కుబడిన సతియనుకపోతంబునుంజూచి పతియగు కపోతంబువిడువలేక తనమర్మమును దెలియక చింతింపుచులుబ్ధకునికోలంగూలిన కపోతంబుచందంబున్నమృతిబొందునుగనుక భగవదుపకారంబులందలంచివివేకులైనవారు లోకమర్మమునెఱింగివీటియందుజిక్కుబడక విరక్తిజెంది విరాగులయిసద్గురువులనాశ్రయించి చతుర్విధశుశ్రూషలజేయుచు నిష్కాపట్యభక్తియుక్తులయినవార్లకుగాని యితర్లకు లభింపదు॥ ఇదంతేనా తపస్కాయనభక్తాయకదాచన నచాశుశ్రూషవేవాచ్యంనచమాంయోభ్యసూయతి॥ అని భగవద్వాక్యమున్నది.

క॥ నిపాదకమలసేవయు। నిపాదార్చకులతోడి నెయ్యమునునితాం।
తాపారభూతదయయును। దాపగుమందార నాకుదయ సేయగదే॥

స్వకులోచితసత్కర్మానుష్టానధర్మమువలనగాని యదార్థజ్ఞానమునిల్వదు. సూర్యబింబప్రకాశం సర్వత్రా వ్యాపించినను నిర్మలంబగు జలదర్పణాదులయందు మాత్రమె ప్రతిఫలించును. పరబ్రహ్మస్వరూపము అన్నిశరీరములయందు సమత్వంగావుండినను నిర్మల హృదయులకు మాత్రమేనిశ్చయవివేకములుతోచబడుచుండును. గారిడిచేయుచున్న వారలుహస్తలాఘవంచేయుసమయం చూడవచ్చినజనుల ఆశ్చర్యదృష్టివానిసహా పాటియగు ఆనేర్పుయెరిగినవానికి అందులఆశ్చర్యము యెట్లుండదో నిజమును తెలుసుకోబడినపిమ్మట సంసారవ్యామోహా [illegible]

ణ్నా అశ్లేతటస్థభావముగా తోచబడును. విశేష తేజోయావకమగు దీపముఅయినను దానిదిగువభాగమునను చీకటికాచియున్నట్టుగా శ్రవణమననంవల్ల కలిగిన వ్యానోహములు యోచనచేయుగా దేనియందుపుట్టినదో దానియందే లయించును వాంత్యాశనమువలె విరక్తికలుగును నిత్యానిత్యవస్తువివేకతగల బుద్ధిశాలికి ఆహార విహారాదులలోజాగరూకతకలిగివుండును. కష్టములు భగవంతునిచే మనఆత్మ క్షేమంకొరకు పంపబడిన దేవదూతలనియు వరములయు తలంపవలెను. సుఖముచేభగవంతుని మరచినప్పుడు కష్టములువచ్చి తిరిగి అతనిని తలంపుకు తెచ్చును గనుక కష్టములు ప్రచ్ఛన్నసుఖములని చెప్పవచ్చును. సుఖదుఃఖములకు సమముగా భగవంతునకు వందనము చేయగలిగినప్పుడే ఆత్మకు గాఢమయిన భక్తి యలవడును. దినపరిమితిలోదక్క జాగ్రతావస్థలోగదా ఆహారవిహారాదులకు సదసద్వివేక యోచనకు భక్తిశ్రద్ధలకు యేర్పరచబడిన అవకాశంఅయివున్నది. వకటిచేస్తూయింకొకదానియందు ఉద్దేశ్యంవుంచకపోవడపు ప్రకరణసుద్ధిగల బుద్ధినిర్మలతయేర్పడడమె ముఖ్యంగానుండతగ్గది రహశ్యకృతపాపులుగాక ఇల్లుచుట్టూ కాలుచుండగా నాఇంటనుండు పురుషుడు తపించునటుల సంసారమందు నుండువారలు నన్నుయెవరు రక్షింతురోయని యార్తిబొందుటయే వైరాగ్యమనబడును. బ్రహ్మార్పణబుద్ధిగల సత్పురుషులకు ప్రతిష్టకొరకు ప్రతిఫల ఆపేక్షకొరకు కాకుండా యెది కృష్ణార్పణంగా యివ్వబడునో అదియేత్యాగము మనసెరిగి చేయుదానం.

శ్రీవైకుంఠమురంగమందిరముగా శ్రీభూసతుల్గొల్వన।
కావేరితటమందు శేషఫణిభోగంబూనితా యోగని।
ద్రాభిభ్రాజితుడైనపుణ్యపురుషు రాజీవనేత్రుమహాత్సె।
వాస్రితుమహానుభావుగొలుతుశ్రీరంగనాథున్విభున్॥

వైరాగ్యప్రకరణం సంపూర్ణము.

[illegible] వృత్తినను వ్రాయుచున్న [illegible]
[illegible] పదవి పోలు యస్టేటులో జమీందారుగారివద్ద చాలాకాలం పని చెయ్యడం అప్పటి ప్రభువులవద్ద యెక్కువ నమ్మకంతో వారిస్వేర స్తోస్తుద్వారా రాబడి రిజిష్టరీయిన నూరు కవర్లు వగయిరాలు. పత్రాలుతో పుచ్చుకునేలాగు మొదలగు పనులయందు అధికారమును పొంది యస్టేటుతరఫున పనిజర్పడం యేర్పడినది సమస్థానం న్యాయపు రెండ్యాంటుపోదాతో చాలా కాలంపనిచేసిన దుగ్గిరాల రామదీక్షితులుగారికి గా॥ వుమెంది గవర్నమెంటు అధికారులుగావున్న మహారాజరాజశ్రీ జడ్జి, కలక్టరిహోదాదార్లవల్ల ప్రవర్తన మంచిది అయినట్లుగా వ్రాతమూలంగా క్యారక్టర్లుపొందడం జరిగినది అందులో 19-4-90 తేదిని యల్. సి. మిల్లరు [illegible] యరుధొరవారు 4 సంవత్సరములనుంచి యెరుగుదుము అని వ్రాసినారు

మద్దిరాల బుచ్చిసుందరరావుపంతులుగారు 1889 సంవత్సరంలో మంచి యోగ్యతగలవారు సంవత్సరమునుంచి యెరుగుదుము అని వ్రాసివున్నారు. యింకామరికొందఱు కలక్టరిహోదాలోవున్న ధొరవార్లు సర్టిఫికట్లు యిచ్చివున్నారు.

చలసాని బాపినీడుగారు వగయిరా పరగణా పెత్తనదార్లుగా వున్నరహితులతరఫున రెంటువ్యాజ్యములలో ఇన్స్ట్రక్షన్ యిచ్చి గ్రంథముజర్పుటచు ఏజంటుగా పని జేయడం జరిగినది.

యెక్కువను తెలివిగా న్యాయంగా మెప్పుపొందేలాగు ప్రతిపనిజర్పుటచేత ఇనుముగురించి అగ్నికి సంమ్మెట పెట్లువచ్చినరీతున కొన్ని క్రిమినలువ్యవహారములలో కష్టనష్టములు అయిష్టులుగానుండు సహింపుతక్కువవారల కుట్రవల్ల యేర్పడినను శ్రీరంగనాధుని కృపవల్ల న్యాయాధికారులు విచారణలో మెప్పుపొందడమే పర్యవసానంగా యేర్పడినది. వర్తమాన కాలంలో నదోష్ఫధన వ్రాయడంయందు నాయిష్టదేవరి

[illegible]
లేకుండా పుండేలాగు హాయిగా కాలంబం గేలాగు [illegible]
షుల హృదయములలోనుండి యీపని సాగించగలరు అని శ్రీ[illegible]
ని ధ్యానించెదను కర్మవశంకొలది వ్యయములు ఆదాయములు ఆపన్న
లు సుఖదుఃఖసంతుష్టులు యోగ్యతా యోగ్యతలు వెల్లడికి రాగలవు.
కార్యాంతేవి వర్జయేత్ అని వుండకూడదు అనే న్యాయంమాత్రంచే
కావిశేషమునుబట్టి అయినా కొందరికి రంగనాథుడు మార్చగలడని న
మ్ముతాను.

సుజనవిధేయుడు,

పెనుమూడి వెంకటప్పయ్యశాస్త్రి